ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.02.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఒకనాడు సాఫ్ట్వేర్ కేంద్రంగా పేరు పొందిన భారత్ ఇప్పుడు హార్డ్ వేర్ భౌగోళిక సప్లయ్ చైన్ లకు ప్రధాన కేంద్రంగా ఆవిరభవిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఈ రోజు ఇరాన్ పై సైనిక దాడులు ప్రారంభించడంతో పశ్చిమాసియాలో పరిస్తితి మరింత ఉద్రిక్తంగా మారింది.
3. ఈ దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి, భద్రతా ఆదేశాలు పాటించాలని మన దేశం సౌదీ అరేబియా, కువైట్ ల లో ఉన్న భారతీయులకు సూచన జారీ చేసింది.
4. ఆంధ్రప్రదేశ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో ఈరోజు భారీ పేలుడు సంభవించడంతో 21 మంది మరణించారు.
5. జమ్ము కాశ్మీర్ జట్టు 67 ఏళ్ల తర్వాత తొలిసారిగా రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ లో కర్ణాటకని ఓడించి టైటిల్ గెలుచుకుంది.

**REV. PM-GUJARAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్‌లోని సనంద్ పర్యటన సందర్భంగా మైక్రాన్ సెమీకండక్టర్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ అండ్ ప్యాకేజింగ్ (ATMP) వ్యవస్థను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంతో భారత సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. సనంద్ ATMP కేంద్రం నుంచి భారతదేశంలో తయారైన తొలి సెమీకండక్టర్ మెమరీ మాడ్యూల్‌ల వాణిజ్య ఉత్పత్తి, రవాణా దీనితో ప్రారంభమైంది. సెమీకండక్టర్ ల భౌగోళిక సప్లయ్ చైన్ లో భారత్ స్థానాన్ని దీనితో మరింత బలోపేతం చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... భారత్‌లో

నిర్వహించిన ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి భారత్ లో కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని పరిచయం చేశామని అన్నారు. గత శతాబ్దం చమురు ఆధారంగా నడిచిందని, కానీ ఈ శతాబ్దాన్ని మైక్రోచిప్‌లు నియంత్రిస్తాయని ఆయన అన్నారు. సాఫ్ట్‌వేర్‌కు మాత్రమే ప్రసిద్ధి చెందిన దేశం ఇప్పుడు హార్డ్‌వేర్ గ్లోబల్ విలువ గొలుసుల్లోకి అడుగుపెడుతోందని పేర్కొన్నారు. చిప్స్ AI వంటి కీలక రంగాల్లో గ్లోబల్ సరఫరా చైన్ ను భద్రపరిచే దిశగా భారత్-అమెరికా కీలక భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం ప్రతీకగా నిలుస్తుందని మోదీ తెలిపారు. అవగాహన ఒప్పందంపై సంతకాల నుంచి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం వరకు ఈ ప్లాంట్ వేగవంతమైన పురోగతి ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇస్తోందని India is ready, India is reliable, and India delivers అన్న సందేశం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద పది ప్రధాన ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ద్వారా సనంద్ నుంచి నోయిడా, అస్సాం వరకు దేశవ్యాప్తంగా ఎకోసిస్టమ్ రూపుదిద్దుకుంటోందని ఆయన తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్‌లకు పెరుగుతున్న డిమాండ్‌తో దేశ తయారీ లక్ష్యాలు విస్తరిస్తున్న నేపథ్యంలో మైక్రాన్ సంస్థ నాయకత్వాన్ని ప్రధానమంత్రి  ప్రశంసించారు. ఈ దశాబ్దం దేశ యువతకు కీలక కాలమని, భారత్ సమర్ధవంతమైన, పోటీ తత్వం కలిగిన దేశంగా నిరూపించుకుంటోందని అన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి

కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మకంగా అభివర్ణించారు. భారతదేశం గ్లోబల్ మ్యాప్‌లో తన స్థానాన్ని బలంగా స్థాపించిందని తెలిపారు. భారత్‌లో రూపుదిద్దుకున్న చిప్స్ ఇకపై భారత్‌లోనే తయారవుతాయని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఎలక్ట్రానిక్స్ తయారీ ఆరు రెట్లు పెరిగిందని, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు ఎనిమిది రెట్లు వృద్ధి చెందాయని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు ఇప్పుడు దేశంలో అత్యధికంగా ఎగుమతి అయ్యే వస్తువులలో ఒకటిగా మారాయని తెలిపారు. మొత్తం 22,500 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్ ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద ఆమోదం పొందిన తొలి ప్రతిపాదనగా నిలిచింది. 2023 సెప్టెంబర్‌లో భూమిపూజ జరిగిన ఈ ప్రాజెక్ట్, అధునాతన

DRAM NAND వెఫర్లను ప్రపంచ మార్కెట్లకు తుది ఉత్పత్తులుగా మార్పు చేయడానికి సిద్ధంగా ఉంది. దాదాపు 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్థలంతో ఈ సౌకర్యం ప్రపంచంలోనే అతిపెద్ద రైజ్డ్-ఫ్లోర్ క్లీన్‌రూమ్‌లలో ఒకటిగా నిలిచింది.

NSD

**REV. UPDATE US ISRAEL-IRAN WAR:**

అమెరికా ఇజ్రాయెల్ ఈరోజు ఇరాన్‌పై సంయుక్తంగా దాడులు ప్రారంభించాయి. దీంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో, వాషింగ్టన్ ఇరాన్‌పై సైనిక చర్య ప్రారంభించినట్లు ధృవీకరించారు. ప్రస్తుత ఇరాన్ పాలక వ్యవస్థ అమెరికా దాని ప్రాధాన్య జాతీయ భద్రతా ప్రయోజనాలకు ముప్పుగా మారకుండా నిరోధించేందుకు అమెరికా సైన్యం విస్తృతమైన, కొనసాగుతున్న ఆపరేషన్ చేపట్టిందని తెలిపారు. ఇరాన్ ప్రభుత్వంనుంచి తక్షణ ముప్పులను తొలగించి అమెరికా ప్రజలను రక్షించడమే ఈ దాడుల లక్ష్యమని పేర్కొన్నారు. ఇరాన్ చర్యలు అమెరికా, దాని సైన్యం, విదేశాల్లోని స్థావరాలు మిత్రదేశాలకు నేరుగా ప్రమాదంగా ఉన్నాయని అన్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమాన్ నెతన్యాహూ కూడా ఇజ్రాయెల్, అమెరికా కలిసి "ఆపరేషన్ లయన్స్ రోర్" పేరుతో ఇరాన్‌పై సంయుక్త సైనిక చర్య చేపట్టినట్లు ప్రకటించారు. దేశాన్ని ఉద్దేశించి విడుదల చేసిన వీడియో సందేశంలో, ఇరాన్ పాలక వ్యవస్థ నుంచి ఉద్భవించిన అస్తిత్వ ముప్పును తొలగించేందుకు ఈ చర్య అవసరమని తెలిపారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి Israel Katz ఇరాన్‌పై ముందస్తు దాడి ప్రారంభించినట్లు ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. దాడుల అనంతరం ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. మొబైల్ ఫోన్ సేవలు అంతరాయం కలిగాయి. తెహ్రాన్ వ్యాప్తంగా అనేక పేలుళ్లు సంభవించడంతో పైలట్లకు హెచ్చరికలు జారీ చేశారు.

NSD

**INDIA SAUDI ARABIA ADVISORY:**

సౌదీ అరేబియాలోని భారత దౌత్య కార్యాలయం, సౌదీ అరేబియా రాజ్యంలోని అన్ని భారత పౌరులకు జాగ్రత్తగా ఉండాలని, ఆ ప్రాంతంలో అమలులో ఉన్న భద్రతా మార్గదర్శకాలను

కచ్చితంగా పాటించాలని సూచించింది. కువైట్‌లోని భారత దౌత్య కార్యాలయం కూడా ఆ ప్రాంతంలోని ప్రస్తుత భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కువైట్‌లో ఉన్న భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కువైట్ రాయబార కార్యాలయంలో ఒక హెల్ప్‌లైన్ ప్రారంభించారు.

NSD

**REV. AP-EXPLOSION**:

ఆంధ్రప్రదేశ్‌లో, కాకినాడ జిల్లా సామర్లకోట, వేట్లపాలెం గ్రామంలో ఉన్న ఒక పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఈరోజు భారీ పేలుడు సంభవించడంతో 21 మంది మృతిచెందారు. శక్తివంతమైన పేలుడు యూనిట్ గోడలను కూలదోసిందని స్థానికులు చెప్పారు. అనేక మంది గాయపడ్డారు. ప్రాంగణంలో నిల్వ ఉన్న పేలుడు వస్తువుల నుంచి పేలుళ్లు కొనసాగుతున్నాయి కొన్ని మృతదేహాలు పక్కన ఉన్న వరి పొలాల్లోకి చెల్లాచెదురుగా పడ్డాయి. గాయపడ్డ వ్యక్తులను కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిస్థితిని సమీక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా ఈరోజు కాకినాడ జిల్లా ఫాక్టరీలో జరిగిన పేలుడు ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు.

NSD

**VP-KERALA:**

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ క్వాలిటీ ఉన్న విద్యను అందించడం ప్రజలను స్వయం ఆధారితులు సశక్తులుగా మార్చే ఉత్తమ మార్గమని చెప్పారు. కేరళలోని St. Berchmans College శతాబ్దోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన, ఒకప్పుడు భారత్ ప్రధానంగా ఇతర దేశాలలో అభివృద్ధి చేసిన సాంకేతికతలపై ఆధారపడ్డప్పటికీ, ఇప్పుడు దేశం స్వయంగా సాంకేతిక ఆవిష్కరణలు సృష్టించడంలో స్థిరంగా ముందుకు వెళ్తోంది అని చెప్పారు.

NSD

**RANJI TROPHY (EARLY):**

జమ్మూ కశ్మీర్ రాంజీ క్రికెట్ జట్టు కర్ణాటకను ఓడించి తన తొలి రాంజీ విజయాన్ని సాధించింది. 67 ఏళ్ల విరామం అనంతరం కర్ణాటకపై 633 రన్‌ల ఆధిక్యంతో టైటిల్ గెలుచుకుంది. జమ్మూ

కశ్మీర్ ఎనిమిది సార్లు మాజీ ఛాంపియన్ అయిన కర్ణాటకను  డ్రా కు పరిమితం చేసి, మొదటి ఇన్నింగ్స్‌లో 291 రన్‌ల ఆధిక్యం సాధించింది. ఈరోజు చివరి రోజు, రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోరు చేసింది. ఉపరాష్ట్రపతి **సీపీ రాధాకృష్ణన్**, కేంద్ర హోం మంత్రి **అమిత్ షా** ఈరోజు జమ్మూ కశ్మీర్ క్రికెట్ జట్టుకు ప్రథమ రాంజీ ట్రోఫీ విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు.

NSD

## REV. PM-GUJARAT

Prime Minister Narendra Modi today inaugurated the Semiconductor Assembly, Test and Packaging (ATMP) facility of Micron Semiconductor Technology India Private Limited in Sanand during his visit to Gujarat. The inauguration marks a significant milestone in India’s semiconductor manufacturing journey, with the commencement of commercial production and shipment of the first made-in-India semiconductor memory modules from the Sanand ATMP facility. This development represents a major step forward in strengthening India’s position in the global semiconductor value chain. Addressing the gathering on the occasion, Mr Modi said that India AI Impact Summit which was arganised in India introduced the world with its AI capability. Mr. Modi asserted that while the previous century was regulated by oil, the microchip is going to be the regulator of this century. The Prime Minister emphasized that this historic day is a testament to India's commitment to technology leadership, marking a shift from being known primarily for software to now stepping into the world of hardware and global value chains.

S/B - PM MODI

He also called the occasion as a symbol of crucial partnership between india and the United States in securing the global supply chain for humanity, particularly in the critical sectors of chips and AI. The Prime Minister pointed out that rapid progress of this plant   right from MoU to the commencement of commercial production sends a clear message to the world - India is ready, India is reliable, and India delivers. S/B - PM MODI Under the Semiconductor Mission 2.0 and the approval of ten major projects, a Pan-India ecosystem is taking shape from Sanand to Noida and Assam, he added. As the nation’s manufacturing aspirations grow alongside the rising demand for electronics and automobiles, the Prime Minister praised the leadership of Micron. He stated that this decade marks a turning point for the nation's youth, as India proves itself to be capable, competitive. Union Minister Ashwini Vaishnaw called the occasion as Historic and

said that India has firmly established its position on the global map. He said Chips designed in India will now be manufactured in India. Speaking on the occasion, Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw said that the semiconductor industry is a foundational industry and that India has established its position on the global map. He added that electronics manufacturing has registered sixfold growth, while electronics exports have recorded eightfold growth under the leadership of Prime Minister Narendra Modi. He further said that mobile phones have now become among the top exported items of the country. ( Byte- Ashwini Vaishnaw) Our correspondent reports that With a total investment of over 22,500 crore rupees, the project represents the first proposal approved under the India Semiconductor Mission. This project, which saw its ground-breaking just in September 2023, is now ready to convert advanced DRAM and NAND wafers into finished products for markets worldwide. A key highlight of this facility is its nearly 500,000 square feet of cleanroom space, ranking it among the largest raised-floor cleanrooms in the world.

**REV. UPDATE US ISRAEL-IRAN WAR:**

The United States and Israel launched coordinated attacks on Iran today, significantly intensifying tensions in the West Asia. US President Donald Trump confirmed in a video message posted on a social media platform that the Washington has begun a military campaign in Iran. He said, US military is undertaking a massive and ongoing operation to prevent present Iranian regime from threatening America and its core national security interests. He added that the objective of the strike is to defend the American people by eliminating imminent threats from the Iranian regime. He said, Iran's menacing activities directly endanger the United States, its troops, bases overseas and allies throughout the world. Israeli Prime Minister Benjamin Netanyahu also confirmed that Israel and the United States had carried out a joint military operation, dubbed Operation Lion's Roar, against Iran. In a video message addressed to the nation, he described the action as necessary to remove what he termed an existential threat posed by the Iranian regime. Israel's defence minister Israel Katz has said, his country has launched pre-emptive attack against Iran and he also declared a state of emergency across the country. Earlier, the Israeli military has issued a statement saying it is conducting a broad strike on a number of military targets belonging to the Iranian regime in western Iran. Explosions have been reported in multiple Iranian cities including the capital Tehran. The strikes came amid heightened strain between the United States and Iran over a

potential nuclear agreement and growing fears of a wider military confrontation in the West Asia. Witnesses said, blast strikes downtown in Tehran, as thick smoke is seen rising in sky. The strike in Tehran, happened near offices of Supreme Leader Ayatollah Ali Khamenei. Following the attacks, Iran has shut down its airspace, and mobile phone services has been disrupted. A warning to pilots was also issued as multiple explosions were reported across the Iranian capital. Several missiles hit areas along University Street and in the Jomhouri district of the Iranian capital. The extent of the damage and possible casualties was not immediately clear. Meanwhile, Iraq has closed its airspace following Israeli airstrikes on neighbouring Iran. In retaliation, Iran has attacked multiple targets across the Gulf, with explosions reported in Abu Dhabi, Bahrain and Kuwait. Israeli military confirmed that Iran has launched ballistic missiles at Israel. The Israeli military said in a preliminary assessment, around 35 ballistic missiles have been launched from Iran at Israel since this morning. It said, Some were intercepted by air defenses while others hit open areas, with medics reporting one person lightly injured by falling missile or interceptor fragments. Israel has banned public gatherings, shut schools and workplaces and moved hospital patients to underground facilities. Defence Minister Israel Katz declared a state of emergency across the country, warning the public of Iranian missile and drone attacks. The police urged against non-essential travel so as to allow security and emergency vehicles to move freely. Bahrain confirmed that the headquarters of the US Navy's 5th Fleet in Manama was targeted in a missile attack. Qatar's Defence Ministry said missiles targeting the country were intercepted by the Patriot defence system. A loud explosion was reported in Abu Dhabi. Qatar, Kuwait and the UAE have closed their airspace. Earlier, Iran's IRGC confirmed that it had launched missiles and drones towards Israel following the US-Israeli attacks. Explosions were also heard in northern Israel as country is trying to intercept incoming Iranian missiles. Israel has issued nationwide warning after Iran reportedly launches missiles. Sirens sounded across Israel at the same time. The Israeli military said, the alert measures were aimed at ensuring civilian safety in the event of retaliatory missile fire from Iran or its regional allies. The developments come at a sensitive diplomatic moment. Iran's Revolutionary Guards, IRGC said all Israeli and US bases in the region had been struck by Iranian missile attacks today. In UAE, Dubai airport has suspended all flight operations until further notice. Iran has declared that it would respond to the United States and Israel with authority and strength, asserting its right to defend itself against what it described as a military assault on its sovereignty and territorial integrity.